క్లుప్తంగా

నెల్లిపర్తిలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆమదాలవలస: మండలంలోని నెల్లిపర్తి గ్రామంలో సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలు, గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక సత్యసాయి సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. సుమారు 250 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. వీటితో పాటు స్వామి వారి దివ్య సందేశాన్ని అందించి వృద్ధులకు గొడుగులను పంపిణీ చేశారు. చిన్నారులకు ఆహారాన్ని అందించారు. గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కార్యవర్గ సభ్యులు ఎస్.వి.గురుప్రసాద్, పద్మావతి, డాక్టర్ పి.తాతయ్యలు, అచ్యుతరావుమాస్టార్, ఆర్.కిషోర్, ఎం.జనార్దనరావు, సి.హెచ్.సూర్యారావు, సూర రామచంద్రరావు, పి.నాగేశ్వరరావు, ఎం.రవీంద్రబాబు ఉన్నారు.

అన్నప్రసాదం వితరణ



అన్నప్రసాదాన్ని వితరణ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఆమదాలవలస: సామాజిక కార్యక్రమాలతోనే ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన దుంపల జగదీష్, స్వప్న దంపతులు గురుపౌర్ణమి సందర్భంగా ఆమదాలవలసలో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది అనాథలు, దివ్యాంగులకు ఆదివారం అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. వచ్చే నెలలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని ఫౌండేషన్ ప్రతినిధి వెల్లడించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ సుబ్బు ఉమామహేష్ మణి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం: నిరుద్యోగ యువతకు చేయూత అందించడమే లక్ష్యమని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక కోర్టు కూడలిలో ఉన్న మహేంద్ర జూనియర్ కళాశాలలో మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులు కోచింగ్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సారవకోట, హిరమండలం ఎంఈవోలు వెంకటరమణ, రాంబాబులు, కె.చక్రపతి, కుమారస్వామి, కళాశాల డైరెక్టర్ మధుబాబు, ప్రిన్సిపాల్ అంజనేయులు, పైల బాబ్జి, సతీష్, మంచు కృష్ణారావు ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి



మొక్కలు నాటే కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు

ఎల్.ఎన్.పేట: మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని బొర్రంపేట ఎంపీటీసీ సభ్యుడు కింతలి చిరంజీవి అన్నారు. ఆర్ఎస్‌పీ ఫౌండేషన్ (ది వరల్డ్ ఆఫ్ సైకాలజీ) ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి మొక్కలు నాటడంతో గొప్ప విషయంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌పీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పొన్నాడ రాజశేఖర్, ఉపాధిహామీ పథకం ఏపీవో వి.శ్రీదేవి, ఆర్ఐ గవరయ్య, చిన్నపిల్లల డాక్టర్ చైతన్య, స్థానిక నాయకులు కోవిలాపు కృష్ణమాచారి, బొడ్డేపల్లి రాము, ఫౌండేషన్ కోశాధికారి పేడాడ వేణుగోపాల్, కోట అన్నాజీ, మామిడి అన్నాజీ, పేడాడ యశ్వంత్, శ్రీను పాల్గొన్నారు.

నీలమణిదుర్గకు పూజలు



క్యూలైన్‌లో ఉన్న భక్తులు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, పాతపట్నం గ్రామదేవత నీలమణిదుర్గ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. గురు పూర్ణమి, అషాఢమాసం సందర్భంగా తెల్లవారు జామునుంచే స్థానికులతో పాటు ఒడిశా ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, ఘటాలతో మొక్కులు చెల్లించారు. పలువురు వాహన పూజలు కూడా చేశారు.

● ఔదార్యం



బూర్జ మండలంలోని డొంకలపర్త గ్రామానికి చెందిన తండేల మధు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటుంది. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన యువకులు వారికి అండగా నిలవాలని నిర్ణయించారు. 30 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని మృతుని కుటుంబానికి ఆదివారం అందజేసి ఔదర్యాన్ని చాటుకున్నారు.

-బూర్జ

● శ్రమదానం



కొత్తూరు మండలం మహార్తాపురం గ్రామానికి చెందిన బాబు జగ్జీవన్‌రామ్ హెల్పింగ్ ఫ్యామిలీ దళిత సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఆదివారం గ్రామంలో శ్రమదానం చేశారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్త, చెదారాన్ని తొలగించి దూరంగా తరలించారు. భూమిలోకి కూరుకుపోయిన కుళాయిలను బయటకు తీసి ఉపయోగంలోకి తీసుకొచ్చారు.

-కొత్తూరు

● సత్కారం



హిరమండలం మండలంలోని సుభలయ ఆర్ అండ్‌ఆర్ కాలనీకి చెందిన ముద్దాడ శ్రీధర్, నామగిరి సంజీవరావులు బోధనా, సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు. వీరి సేవలను గుర్తించి ఈనెల 15వ తేదీన యూఎస్ఏకు చెందిన డేస్ప్రింగ్ అంతర్జాతీయ యూనివర్సిటీ, భారత మానవహక్కుల కౌన్సిల్ సంయుక్తంగా వీరద్దరికీ గౌరవ డాక్టరేట్లను ఊటీలో ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వీరిని ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పొగిరి బుచ్చిబాబు ఆధ్వర్యంలో సత్కరించి గౌరవించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బర్రి సురేష్, పి.వి.రమణ, యుజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

-హిరమండలం

పొలాల్లోనే వర్షం నీరు



నరసన్నపేట: కొత్తపేట పొలాల్లో చేరిన వరదను పరిశీలిస్తున్న సిబ్బంది

నరసన్నపేట: వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాలు పొలాలను ముంచేత్తాయి. చాలాచోట్ల వరి పొలాలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క నీటమునిగిన పంటపొలాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది ఆదివారం పరిశీలించారు. అలాగే మరికొన్ని చోట్ల వరినాట్లు వేసేందుకు వీలుగా పొలాలను దమ్ము పట్టేపనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. నరసన్నపేట మండలం చిక్కాలవలస, కంబకాయ తంపర భూములతో పాటు మడపాం, దేవాది, బొరిగివలసల్లో లోతట్టు పొలాల్లో వర్షం నీరు ఆదివారం నాటికీ ఉంది. శని, ఆదివారాల్లో వర్షాలు పడకపోయినా పొలాల్లో నీరు కదలక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మడపాంలో వీఏఏ రాజేశ్వరితో పాటు వీఆర్వో సూర్యనారాయణలు పొలాలను పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యుడు రువ్వ వాసు రైతుల సమస్యలను సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల దృష్టికి రైతు సమస్యలను తీసుకెళ్తామని వీఆర్వో చెప్పారు.

పొలాల్లో నీరు లేకుండా చూడండి

హిరమండలం: పొలాల్లో వర్షపు నీరు నిల్వలేకుండా చూడాలని మండల వ్యవసాయాధికారిని బి.సంధ్య అన్నారు. అక్కరాపల్లి, పింద్రువాడ, అంబావల్లి, భగిరధిపురం గ్రామాల్లో నీటమునిగిన వరిపంట పొలాలను ఆమె పరిశీలించారు. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు నారుమడులు, వెదజల్లు పంటపొలాలు నీటమునిగిపోయాయి. నీరు అలాగే ఉండిపోతే పంటనష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం వర్షం తగ్గుతున్నందన పొలాల్లోని వర్షపు నీటిని బయటకు పంపించాలని రైతులకు సూచించారు.

పొలం పనుల్లో..

మెళియాపుట్టి: ఇటీవల కురిసిన వర్షాలకు పొలాల్లో నీరు చేరింది. దీంతో వరినట్లు వేసేందుకు వీలుగా రైతులు పొలాలను దమ్ముపట్టే పనుల్లో నిమగ్నమయ్యారు.



హిరమండలం: అక్కరాపల్లిలో నీటమునిగిన పంటపొలాలను పరిశీలిస్తున్న సిబ్బంది



మెళియాపుట్టి: మాకనాపల్లిలో దమ్ముపడుతున్న రైతు

నాగభూషణరావుకు ఘన నివాళి



కొత్తూరు: నాగభూషణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తూరు: వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి భర్త దివంగత నాగభూషణరావు లేని లోటు పార్టీకి తీరనిలోటని పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, కలమట రమేష్‌బాబు, మెట్టూరు సర్పంచ్ ముజ్జాడ చక్రపాణి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ మాజీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు అన్నారు. నాగభూషణరావు నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని కొత్తూరులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కొత్తూరు జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, ఎంపీపీ సవర సావిత్రి, పార్టీ నాయకులు కలమట రమేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుంటిభద్ర, మెట్టూరు బిట్-2 సర్పంచ్‌లు రంజిత్, ధర్మారావు, ఎద్దు ప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యులు వనుము నాగమేషణరావు, నాగేశ్వరరావు, జేఏసీ చైర్మన్ గండివలస ఆనందరావు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రాజులు నాయుడు, విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు, పెదకోట యతిరాజు, వంశీ, అశోక్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

హిరమండలం: విశ్రాంతి ఐఎఫ్ఎస్ అధికారి రెడ్డి నాగభూషణరావు నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి హిరమండలం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, జెడ్పీటీసీ మాజీ సభ్యులు లోలుగు లక్ష్మణరావు, నాయకులు వి.బారాజు, ఎం.రామారావు, గంగాధరరావు, శంకరరావు ఉన్నారు.



నాగభూషణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాతపట్నం నాయకులు

పాతపట్నం: నాగభూషణరావు వర్ధంతి కార్యక్రమాన్ని పాతపట్నంలోని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీ నాయకులు సవిరిగాన ప్రదీప్, ఎనుగుతల సూర్యం, మంచు చంద్రయ్య, మద్దు తాతయ్య, బి.నారాయణమూర్తి, పనుకు మోహన్, జి.అప్పన్న, బోను గిరిబాబు, గోకవలస రాము, సీహెచ్ త్రినాథరావు, జయమునిరావు, శశిభూషణరావు, శంకరరావు, డకర చిన్నారావు, మురళీ అప్పో, పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: నాగభూషణరావు వర్ధంతిని ఎల్.ఎన్.పేటలో నాయకులు నిర్వహించారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కిలారి త్రినాథ్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, ఈగల చిన్నారావు, ముగడ జనార్దన, కె.లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

పెద్దగూడను గొట్టిపల్లిలో చేర్చాలని వినతి



ఎమ్మెల్యే గోవిందరావుకు వినతిపత్రం అందజేస్తున్న పెద్దగూడ గిరిజనులు

హిరమండలం: మండలంలోని పెద్దగూడ పంచాయతీని కొత్తూరు మండలం గొట్టిపల్లి సచివాలయంలో చేర్చాలని సర్పంచ్ సవర నందినితో పాటు గిరిజన పెద్దలు కోరారు. ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎనిమిది గిరిజన గ్రామాలతో కొండూరు ముఠాగా పిలవబడి పెద్దగూడ పంచాయతీగా ఏర్పడిందన్నారు. మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. మర్రిగూడ సచివాలయం పరిధిలోకి తమ గ్రామం వస్తోందన్నారు. దీంతో తమ గ్రామం నుంచి సచివాలయానికి వెళ్లాలంటే హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాల మీదుగా సుమారు 35 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. తమ రెవెన్యూ గ్రామం మాత్రం కొత్తూరు మండలం అడ్డంగి పరిధిలో ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులతోపాటు వివిధ పనులపైమర్రిగూడ సచివాలయానికి వెళ్తే మీ గ్రామం కొత్తూరు రెవెన్యూ పరిధిలో ఉందని.. అక్కడి వ్యవసాయ సిబ్బందిని కలవమని అధికారులు చెబుతున్నారని.. కొత్తూరు మండలంలోని అధికారులను కలిస్తే హిరమండలం మండలానికి వెళ్లాలని తిరిగి పంపించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్య పరిష్కారం కావాలంటే హిరమండలం మండలంలో ఉన్న తమ పంచాయతీని కొత్తూరు మండలం గొట్టిపల్లి సచివాలయానికి మార్చాలని కోరారు.

మహేంద్రతనయ తగ్గుముఖం



మహేంద్రతనయలో సాధారంగా ప్రవహిస్తున్న వరద

పాతపట్నం: మహేంద్ర తనయనది ప్రవాహం తగ్గుముఖం పడుతోంది. ఇటీవల ఒడిశాలో కురిసిన వర్షాలతో నది ఉధృతంగా ప్రవహించింది. అయితే అక్కడ కూడా వర్షాలు తగ్గడంతో ఆదివారం సాయంత్రానికి నదిలో నీటి ప్రవాహం తగ్గింది. పాతపట్నం నీలకంఠేశ్వర ఆలయం వద్ద ఉన్న కాజ్‌వే కింద నుంచి కూడా నీరు పారడం తగ్గింది. దీంతో కాపు గోపాలపురం, హరిజన గోపాలపురం రెండు గ్రామస్తులు, అధికారులు ఊపిరిపిల్చుకున్నారు. కాజ్‌వేపై నీరు పారితే రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి.

రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం



మాట్లాడుతున్న నాయకులు

కొత్తూరు: రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ మాజీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎంపీపీ సవర సావిత్రి, మెజ్జాడ చక్రపాణి అన్నారు. కొత్తూరులో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్నివిధాలుగా మేలు జరిగిందన్నారు. ప్రస్తుతం ఉభాలు ప్రారంభమైనప్పటికీ రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లకు ఇంతవరకు డీఏపీ ఎరువు సరఫరా చేయలేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే రైతు భరోసా మొత్తాన్ని కూడా రైతుల ఖాతాలో జమ చేయకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని తప్పితే రైతుల బాగోగులు చూడడం లేదని విమర్శించారు. ఇచిత ఇసుక అని చెప్పిన కూటమి నాయకులు డబ్బులు చెల్లిస్తేగాని ఇవ్వడం లేదన్నారు. పార్టీ నాయకులు కలమట రమేష్ బాబు, చక్రపాణి, ధర్మారావు, రంజిత్, వనుము లక్ష్మీనారాయణ, నాగేశ్వరావు, రాడ రాజు, గండివలస ఆనందరావు, పంకజదాస్, ఎద్దు ప్రసాద్, శివాజీ, లింగం, రాజులు నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలకు రక్షణ కరువు



శిథిలమైన బీట్ అధికారి గృహం

పాతపట్నం: పాతపట్నంలోని పలు ప్రభుత్వ భవనాలు శిథిలావస్థలకు చేరుకోవడంతో స్థలాలు ఆక్రమణకు గురౌవుతున్నాయి. సంరక్షణ లేకపోవడంతో ఈ దుస్థితి దాపురించింది. పట్టణం నడిబొడ్డిన ఉన్న విలువైన స్థలాలు నిరుపయోగంగా మారడం శోచనీయం. ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకొని, స్థానిక పాలశీతల కేంద్రం పక్కన అప్పట్లో నిర్మించిన అటవీశాఖ బీట్ అధికారి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో దీన్ని ఆక్రమించేందుకు కొంతమంది చూస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి భవనాలను కాపాడాలని కోరుతున్నారు.

గురుపౌర్ణమి శోభ

ఆలయాలు పౌర్ణమి శోభను సంతరించుకున్నాయి. గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం ఊరూరా ఆధ్యాత్మిక శోభ నెలకుంది. తెల్లవారుజాము నుంచే సాయిబాబాతోపాటు పలు ఆలయాలకు భక్తులు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సాయినాథునికి క్షీరాభిషేకం, విష్ణు సహస్ర పారాయణం, పల్లకీ సేవ చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.



కొత్తూరు: వేంకటేశ్వర స్వామి ఆలయంలో వ్యాస భగవానుడుకు అర్చనలు చేస్తున్న భక్తజనం



పొందూరు: రాపాకలోని వరలక్ష్మి పేరంటాలు ఆలయం వద్ద చిన్నారుల కోలాట ప్రదర్శన



బూర్జ: తుడ్డలి గ్రామంలో బాబాకు పూజలు చేస్తున్న భక్తులు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలో గురుపౌర్ణమి పూజలు



పాతపట్నం: బాబాకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



హిరమండలం: అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు



ఆమదాలవలస: మెట్టక్కివలసలో పూజల్లో భక్తజనం



నరసన్నపేట: కలివరపుపేటలో సాయినాథునికి పల్లకీ సేవ

సంక్షిప్తంగా..

సమాజంలో గురువు పాత్ర కీలకం



మాట్లాడుతున్న రామ్మోహనరావు

సారవకోట: సమాజంలో గురువు పాత్ర కీలకమని పార్వతీపురానికి చెందిన ఆధ్యాత్మిక వక్త కంచుమోజు రామ్మోహనరావు అన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని కిన్నెరవాడ గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కొరపాక సిద్ధయ్య స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి సమాజాన్ని అభివృద్ధి చేయడంలో గురువు పాత్ర కీలకమని చెప్పారు. గురువులు భోధించే విషయాల వలన సమాజాభివృద్ధి జరుగుతోందన్నారు. హిందూ ధర్మంలో గురువుకు ఎంతో గౌరవం ఉందన్నారు. ఆయనతో పాటు నికేతన్ స్వామి, జల్లు నారాయణరావు, బాడాన అప్పారావు, బోయిన వెంకటరమణ, హనుమంతు రామదాస్, కబుగావు గణపతిరావులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆధ్యాత్మిక గురువులను సత్కరించి గౌరవించారు.

మందిరానికి ఆర్థికసాయం

పాతపట్నం: కొరసవాడ గ్రామంలోని షిర్డీసాయిబాబా మందిరం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారిని ఆదివారం దర్శించుకుని రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మద్దు రామారావు, మంచు కృష్ణారావు, వెంకటరమణ, రమేష్ ఉన్నారు.

లైన్ షోయింగ్‌తో అధిక దిగుబడులు



లైన్‌షోయింగ్ పద్ధతిలో వరినాట్లు వేస్తున్న రైతులు

ఆమదాలవలస: మండలంలోని చేపేనపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా లైన్ షోయింగ్ పద్ధతిలో వరి నాట్లను సిబ్బంది ఆదివారం రైతులతో వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరుస క్రమంలో నాట్లు వేసుకుంటే అధిక దిగుబడులు సాధ్యమన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రేవతి ఆదేశాల మేరకు చేపేనపేట గ్రామంలో రెండేళ్లుగా వరుస క్రమంలో వరి నాట్లు వేయిస్తున్నామని తెలిపారు. ఈ విధానంలో వరిని సాగు చేయడం వలన పంటకు గాలి, వెలుతురు బాగా తగిలి మంచి దిగుబడి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సురేష్, చిరంజీవి, తిరుపతి,లక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.